# తొలి అక్షరం

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 291 పేజీలు - 6 బుధవారం 11 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## దేశంలోనే తెలంగాణ
# యంగెస్ట్ స్టేట్

- ఫ్యూచర్ స్టేట్‌గా అభివృద్ది చేస్తున్నాం
- వేగంగా అభివృద్ది చెందుతున్న రాష్ట్రం
- దేశాభివృద్దిలో తెలంగాణ కీలక భూమిక
- రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలి
- రాష్ట్రాల పన్నుల వాటాను 41 నుంచి 50శాతానికి పెంచాలి

16వ ఆర్థిక సంఘం భేటీలో సిఎం రేవంత్ సూచన

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్10:** దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్అని.. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్‌గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని.. లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని రేవంత్ పేర్కొన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50శాతానికి పెంచాలన్నారు. అన్ని రాష్ట్రాల తరఫున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నామన్నారు. ఈ డిమాండ్ ను మీరు నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. తెలంగాణను తాము ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని రేవంత్ అన్నారు.


వివరాలు 2లో

## నేర విశ్లేషణ మాడ్యూల్ అభివృద్ధిలో
# తెలంగాణ ముద్ర



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 10 :** సమన్వయ ప్లాట్‌ఫాంలో నేర విశ్లేషణ మాడ్యూల్ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చూపిన ప్రతిభకుగానూ కేంద్ర హోం శాఖ అవార్డును ప్రదానం చేసింది.ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C) మొదటి ఆవిర్భావ దినోత్సవాన్ని ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అవార్డును స్వీకరించారు. నేర గణాంకాల విశ్లేషణ, నేరాల మధ్య ఉన్న పోలికల ఆధారంగా వాటిని అనుసంధానించడం, నేరగాళ్ల నెట్‌వర్క్‌ను గుర్తించడం, దేశవ్యాప్తంగా ఉన్న చట్ట సంబంధ విభాగాలను సమన్వయం చేసుకోవడంలో తెలంగాణ పోలీసులు పోషిస్తున్న పాత్రను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు.

## బీసీ కులగణన మూడు నెలలో
# పూర్తి చేయండి: హైకోర్టు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్10:** మూడు నెలల్లో బీసీ కుల గణన పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించింది తెలంగాణ హైకోర్టు. బీసీ కులగణన చేయాలని హైకోర్టులో బీసీ సంఘం నేత ఎర్ర సత్యనారాయణ దాఖలు చేసిన పిటిషన్ మంగళవారం నాడు సీజే ధర్మాసనం విచారించింది. బీసీ కుల గణనపై సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని పిటిషనర్ తరపున న్యాయవాది నాగుల శ్రీనివాస్ యాదవ్ వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన అడ్వకేట్ జనరల్ కులగణన చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కోర్టుకు తెలిపారు. దీంతో మూడు నెలల్లో బీసీ కులగణన చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.



## చాకలి ఐలమ్మకు మాజీ సీఎం కేసీఆర్ ఘననివాళి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్10:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమంలో వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు. ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని కేసీఆర్ చెప్పారు. ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించేదిశగా వారి జయంతిని తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు.



## మోదీ అంటే ద్వేషం లేదు..

- రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు

**తొలి అక్షరం/వాషింగ్టన్,సెప్టెంబర్ 10:** ప్రధాని నరేంద్ర మోడీపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ.. మంగళవారం వాషింగ్టన్లోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీ చర్చా కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడీ అంటే తనకు ద్వేషం లేదని అన్నారు. ఆయన్ను ఏనాడూ శత్రువుగా చూడలేదని తెలిపారు. మా ఇద్దరివి వేర్వేరు అభిప్రాయాలు మాత్రమే అని చెప్పుకొచ్చారు. కేవలం ఆయన అభిప్రాయాలను, నిర్ణయాలను మాత్రమే తాను వ్యతిరేకిస్తానని అన్నారు.

## కొండారెడ్డి పల్లి ఇక మోడల్ విలేజ్

- పూర్తిస్థాయి సోలార్ గ్రామంగా మారనున్న సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం
- 100 శాతం సౌరశక్తి గ్రామంగా కొండారెడ్డిపల్లిని ప్రోత్సహించాలని నిర్ణయం
- ప్రక్రియను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం
- గ్రామంలో పర్యటించి ఇంటింటి సర్వే చేపట్టిన అధికారులు




**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్10:** తెలంగాణలో పూర్తి సౌరశక్తితో నడిచే తొలి గ్రామంగా కొండారెడ్డిపల్లి రూపుదిద్దుకోనుంది. ఈ గ్రామం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం. 100 శాతం సౌరశక్తితో నడిచే ఆవాసాలకు నమూనాగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఈ గ్రామాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ప్రక్రియను ప్రారంభించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారుల బృందం మంగళవారం గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టి ంది. టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్, ఎండీ ముషారఫ్ ఫారూఖీ, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ సంతోష్, రెడ్కో వీసీ, ఎండీ అనిల్, సంస్థ డైరెక్టర్ కె.రాములు, ఇతర శాఖల ముఖ్య అధికారులు మంగళవారం కొండారెడ్డి పల్లి గ్రామంలో పర్యటించారు.గ్రామస్థులు, రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో అధికారులు మాట్లాడి ఈ పైలెట్ ప్రాజెక్టు వివరాలను తెలిపారు. ఈ గ్రామంలో దాదాపు 499 గృహ వినియోగదారులు, 66 వాణిజ్య వినియోగదారులు, 867 వ్యవసాయ వినియోగదారులు, ఇతర కేటగిరీలతో కలుపుకుని మొత్తం 1,451 మంది వినియోగదారులు ఉన్నారు. ఈ మోడల్ ప్రాజెక్ట్ అమలు చేసేందుకు ఇంటింటి సర్వేను ప్రారంభించారు. ఈ సర్వే ద్వారా గ్రామానికి అవసరమైన సౌర విద్యుత్ కెపాసిటీని అంచనా వేసి డీపీఆర్ తయారు చేసి ఇతర ప్రక్రియలను ముందుకు తీసుకెళ్లనున్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై
# స్పీకర్ కీలక వ్యాఖ్యలు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్10:** పార్టీ ఫిరాయింపుల్లో కోర్టు తీర్పుపై తాము నిబంధనల ప్రకారం నడుచుకుంటామని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తాను తీసుకునే నిర్ణయం రాబోయే కాలంలో తెలుస్తుందని చెప్పినట్లు సమాచారం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్, బీజేపీలు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా చర్యలు తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది.ఒకవేళ చర్యలు తీసుకోకుంటే సుమోటోగా తీసుకుంటాని కోర్టు తెలిపింది. కాగా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పందించారు. పార్టీ ఫిరాయింపుల కేసు కోర్టు పరిధిలో ఉందని, పార్టీ మారిన వారిపై చర్యలకు కోర్టు నాలుగు వారాల గడువు ఇచ్చిందన్నారు. కాగా స్పీకర్ తీసుకునే నిర్ణయంపై పార్టీ మారిన ఎమ్మెల్యేలతో పాటు ఆయన అనుచరులలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.



## తెలంగాణలో 4 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఎన్ఎంసీ అనుమతి

2లో

# సచివాలయంలో ఆర్టీసీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

**- హాజరైన రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు - అవసరాలకు అనుగుణంగా నూతన బస్సుల కొనుగోలు - సంస్థ రుణ భారం తగ్గింపునకు ప్రయత్నించాలి - ఆర్టీసీపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - ఉచిత ప్రయాణం చేసిన 83.42 కోట్ల మహాలక్ష్ములు**





**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్10:** రాష్ట్రవ్యాప్తంగా ప్రజా అవసరాలకు అనుగుణంగా నూతన బస్సుల కొనుగోలుకు రంగం సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పెరిగిన అవసరాలు, నూతన మార్గాలను ఇందుకు ప్రతిపాదిక చేసుకోవాలని ఆయన సూచించారు. టీజీ ఆర్టీసీపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మహాలక్ష్మి పథకం మహిళలు వినియోగించుకుంటున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. మహాలక్ష్మి పథకం అద్భుతంగా ఉందని, ఇప్పటి వరకు 83.42 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, ఇందుకు సంబంధించి మహిళా ప్రయాణికులకు రూ.2,840.71 కోట్లు ఆదా అయ్యాయని మంత్రి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీలో 7,292 బస్సుల్లో మహాలక్ష్మి పథకం వర్తిస్తోందని ఆయన వివరించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమైన తర్వాత వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు వస్తున్న మహిళల సంఖ్య పెరుగుతోందని, అందుకు సంబంధించి పత్రికల్లో వచ్చిన కథనాలను ముఖ్యమంత్రికి అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ లో చూపారు. అనంతరం వివిధ బ్యాంకులు, ఉద్యోగుల భవిష్యత్ నిధి ఖాతా నుంచి వాడుకున్న నిధులు, విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు తదితరాలకు కలిపి రూ.6,322 కోట్ల రుణాలు ఉన్నట్లు అధికారులు వివరించారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు చెల్లిస్తున్న వడ్డీ రేటు ఎక్కువగా ఉందని.. వడ్డీ రేట్ల తగ్గింపు, అప్పుల రీకన్‌స్ట్రక్చన్‌పై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సంస్థపై క్రమంగా రుణభారం తగ్గించాలని ఆయన సూచించారు. మహాలక్ష్మి పథకంతో ఆక్యుపెన్సీ రేటు పెరగడంతో పాటు ప్రభుత్వం చెల్లిస్తున్న రీయింబర్స్‌మెంట్‌తో సంస్థ లాభాల్లోకి వస్తోందని అధికారులు తెలిపారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, షానవాజ్ ఖాసీం, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

---

## హైడ్రాకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బంది కేటాయింపు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్10:** చెరువుల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రాకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 15 సీఐ స్థాయి, 8 మంది ఎస్ఐ స్థాయి పోలీసు అధికారులను కేటాయించింది.ఈ మేరకు డిప్యుటేషన్‌పై ఆదేశాలు ఇస్తూ డీజీపీ కార్యాలయం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం చెరువులను కబ్జా చేసిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా పరిశీలిస్తూ కూల్చివేయిస్తున్నారు. ఈ సిబ్బంది కేటాయింపుతో ఆక్రమణల తొలగింపు చర్యలు వేగవంతం కానున్నాయి.

## తెలంగాణలో 4 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఎన్ఎంసీ అనుమతి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్10:** తెలంగాణలో మరో నాలుగు ప్రభుత్వ వైద్య కళాశాలలకు జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసీ) అనుమతి ఇచ్చింది. యాదాద్రి-భువనగిరి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్, మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలలకు అనుమతులు జారీ చేసింది.రాష్ట్ర వైద్య, విద్య డైరెక్టరేట్ (డీఎంఈ)కు మంగళవారం ఎన్ఎంసీ సమాచారం ఇచ్చింది. దీంతో మరో 200 ప్రభుత్వ ఎంబీబీఎస్ సీట్లు అందు బాటులోకి వచ్చాయి. 2024-25 విద్యా సంవత్సరానికి కొత్తగా ఎనిమిది ప్రభుత్వ వైద్య కళాశాలలకు సంబంధించి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ఎన్ఎంసీకి ప్రతిపాదనలు పంపగా.. గత నెల ములుగు, నర్సంపేట, గద్వాల, నారాయణపేటకు అనుమతి ఇవ్వగా మరో నాలుగింటిని తిరస్కరించింది. యాదాద్రి-భువనగిరి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్, మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రారంభానికి వీలుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ వాటిలో లోపాలు సరిదిద్దింది. ప్రధానంగా ఈ నాలుగు చోట్ల 220 పడకల ఆసుపత్రులను అందుబాటులోకి తీసుకురావడం తో పాటు ఎన్ఎంసీ నిర్దేశించిన మేరకు ప్రొఫె సర్లు, అసోసియే ట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమిం చింది. రెండు వారాల క్రితం మరోమారు అనుమతికి దరఖాస్తు చేయగా అన్ని అంశాలను పునఃపరిశీలించిన ఎన్ఎంసీ ఆమోదముద్ర వేసింది.

## రైతులకు వచ్చే నెల నుంచి ఆధార్ తరహా ఐడీ కార్డులు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్10:** రైతులకు ఆధార్ తరహాలో ప్రత్యేక ఐడి కార్డులు జారీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేసే లక్ష్యంతో అక్టోబర్ నుంచి వీటిని జారీ చేయనుంది.దీనిని పైలట్ ప్రాజెక్టుగా ఇప్పటికే యూపీ, మహారాష్ట్రలో అమలు చేసింది. మరో 19 రాష్ట్రాలు కూడా ఇందుకు అంగీకరించాయని కేంద్రం వెల్లడించింది. ప్రభుత్వ స్కీమ్లు, కనీస మద్దతు ధరకు పంటల అమ్మకం, కిసాన్ క్రెడిట్ కార్డు వాడకంలో ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది.

## ఎన్నికలు రాకముందే ఆ గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 10:** తెలంగాణలో ఇంకా పంచాయతీ ఎన్నికల నరాగా మోగకముందే ఓ గ్రామ సర్పంచ్ ఏక్రగీవంగా ఎన్నికయ్యారు. వరంగల్ జిల్లా చెరువుకొమ్ము తండా సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.గ్రామంలో మూడు ఆలయాలు, బొడ్రాయి పండుగ వేళ ఇంటికి రూ.1000 ఇస్తానని దరావత్ బాలాజీ అనే వ్యక్తి ప్రతిపాదించారు. అందుకు సర్పంచ్ ఎన్నికల్లో ఎవరూ పోటీ చేయొద్దని షరతు విధించారు. దీనికి గ్రామస్తులు అంగీకరించడంతో పాటు అతడితో అగ్రిమెంట్ రాయించుకున్నారు. అనంతరం సర్పంచ్గా ఏకగ్రీవం చేస్తూ గ్రామంలో విజయోత్సవ ర్యాలీ తీశారు.

## 16న ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 10:**ఈ నెల 16వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. అదే రోజు డిప్యూటీ సీఎం భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబు కూడా వెళ్లే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ కార్యవర్గ కూర్పు తదితర అంశాలపై పార్టీ అధిష్టానంతో రేవంత్ చర్చించే అవకాశం ఉంది.కేబినెట్ విస్తరణకు సంబంధించి చాలా రోజులుగా ఏఐసీసీ కసరత్తు చేస్తున్నప్పటికీ, సామాజిక సమీకర ణాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో వాయిదా పడుతూ వస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో 16వ తేదీన మరోసారి సీఎం ఢిల్లీ వెళ్లి పార్టీ అగ్ర నాయకత్వంతో చర్చించను న్నట్లు తెలుస్తోంది. నామినేటెడ్ పోస్టులకు సంబంధించి ఇప్పటికే 27 మంది పేర్లతో ఓ జాబితా సిద్ధమైనట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## ధవలేశ్వరం వద్ద గోదావరి ఉధృతి

**తొలి అక్షరం/ధవళేశ్వరం,సెప్టెంబర్10:** తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ప్రస్తుతం 11.75 అడుగుల నీటి మట్టం ఉండగా.. 10 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతానికి భారీగా వరద వస్తున్న నేపథ్యంలో బుధవారం రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రభావం కోనసీమ జిల్లాలోని లంకగ్రామాలపై తీవ్రంగా ఉండే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

## దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు తగినంత సహాయం అందించాలని.. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నేరవేరుస్తామన్నారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నామని తెలిపారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మీ సిఫారసులు ఉపయోగపడతాయని మేం నమ్ముతున్నామని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు. నేడు ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. పన్నుల నుంచి తెలంగాణకు వచ్చే ఆదాయం వాటాను 41శాతం నుంచి 50శాతానికి పెంచాలని కోరారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని.. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయన్నారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ కఠినమైన నిబంధనలు విధిస్తున్నారన్నారు. ఫలితంగా కేంద్ర ప్రాయోజిక పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలు కనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని అందించాలని భట్టి కోరారు. తెలంగాణ రాష్ట్రం కీలక దశలో ఉన్నదని... వేగంగా అడుగులు వేస్తోందన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 6.85 లక్షల కోట్లకు పైగా రుణపారంతో సతమతం అవుతున్నదన్నారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలన్నారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉన్నదని పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమని... చారిత్రిక కారణాల వల్ల అసమాన అభివృద్ధి ఇక్కడ ఉన్నదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయం మధ్య పెద్ద అంతరం ఉందని వెల్లడించారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందన్నారు. సమానతల పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

## తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ: హరీశ్రావు

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 10:** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని హరీశ్ రావు అన్నారు.చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళు లర్పించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి అమలు చేసింది. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలువాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించిందని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి.

## ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేయండి: రైల్వే మంత్రికి బండి లేఖ



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 10:** కరీంనగర్-హసన్‌పర్తి కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టు పూర్తి నివేదిక (డీపీఆర్) సిద్ధమైనందున నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర మంత్రి బండి సంజయ్..రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు.ఈ మేరకు ఢిల్లీలో రైల్వే మంత్రిని కలిసి బండి సంజయ్ లేఖ ఇచ్చారు. ఈ సందర్భంగా బండి సంజయ్ లేఖలో..కరీంనగర్ నుండి హసన్‌పర్తి వరకు 61.8 కి.మీల మేరకు నిర్మించే కొత్త రైల్వే లైన్‌కు రూ.1415 కోట్లు వ్యయం అవుతుంది. ఈ మేరకు డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు.రైల్వే బోర్డులో ఈ అంశం పెండింగ్‌లో ఉందని, తక్షణమే ఆమోదం తెలపాలని కోరారు. కొత్త రైల్వే లైన్ నిర్మాణం పూర్తయితే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, కరీంనగర్-వరంగల్ మధ్య వాణిజ్య కనెక్టివిటీ పెరిగి ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు.దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేయాలని, జమ్మికుంట స్టేషన్ వద్ద దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ మరో లేఖ అందజేశారు. ఉప్పల్ స్టేషన్ అప్ గ్రేడ్‌లో భాగంగా ప్లాట్ ఫాం, రైల్వే స్టేషన్ భవనాన్ని ఆధునీకరించాలని, కొత్త రైల్వే సేవలను ప్రవేశపెట్టాలని కోరారు.ప్రయాణీకుల రాకపోకలకు సంబంధించిన సౌకర్యాలను మెరుగుపర్చాలని, పార్కింగ్‌ను విస్తరించాలన్నారు. అలాగే, సోలార్ ప్యానల్స్‌ను కూడా అమర్చాలని, టిక్కెట్ కౌంటర్, లగేజీ నిర్వహణ వ్యవస్థను మెరుగుపర్చాలని లేఖలో పేర్కొన్నారు. ప్రజలకు ఎంతో మేలు కలిగించే ఉప్పల్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవించే పార్టీ బిజెపి

**- సభ్యత్వ నమోదు ప్రారంభించిన మెదక్ ఎంపి రఘునందన్**



**తొలి అక్షరం/వికారాబాద్,సెప్టెంబర్10:** ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవించే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఆ పార్టీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమానికి ఎంపీ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... పూర్తి ప్రజాస్వామ్య బద్ధంగా పార్టీ ఎన్నికలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ కూడా బీజేపీ నే అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్న పార్టీ బీజేపీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీకి ఎన్ని సీట్లు వచ్చాయో బీజేపీకి కూడా అన్నే సీట్లు వచ్చాయన్నారు. వికారాబాద్ జిల్లా గురించి గతంలో ఉన్న నాయకులు అనేక మాటలు మాట్లాడారని.. అభివృద్ధి మాత్రం చేయలేదని విమర్శించారు. హైడ్రా గురించి మాట్లాడితే రేవంత్ రెడ్డికి సపోర్ట్ చేస్తుండని సన్నాయి నొక్కులు నొక్కుతుండ్రని మండిపడ్డారు. 'నేను ఎవరికీ వత్తాసు పలకను.... దేశం కోసం ధర్మం కోసం మాట్లాడతా' అని ఎంపీ స్పష్టం చేశారు. 'తెలుగు భాష గురించి అమెరికాలో మాట్లాడుతుంటాడు... ఈయనకు ఎలాగో మాట్లాడడంరాదు ... ఎవడు రాసిచ్చిండోనని చూస్తే శాంపిట్రోడో అనేటోడు రాసించిండు. దేశాన్ని పాలించిన తాతకు తెలియదు... ఇప్పుడున్న మానవుడికి ఈ దేశం గురించి తెలియదు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్న ప్రధాని మోడీ గురించి దేశ విచ్ఛిన్నాన్ని కోరుకునే వారు రాసిస్తే రాహుల్ గాంధీ మాట్లాడుతుండు. రాహుల్ గాంధీకి పెళ్లయిందని ఓ పత్రిక రాస్తే దాన్ని కూడా తల్లి సోనియా గాంధీ ఖండించలే. రాహుల్‌పై తప్పుడు వార్తలతో నాతోటి ఎంపీ గురించి తప్పుడు ప్రచారం చేస్తుండని బీజేపీ నాయకుడు కేసు వేసిన పరిస్థితి' అంటూ రాహుల్ గాంధీపై విరుచుకుపడ్డారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బీజేపీ గెలిస్తే నే ఈ దేశం క్షేమంగా ఉంటుందని.. అందుకోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి లోకల్ బాడీ ఎన్నికల్లో విజయం సాధించాలని ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు.

## భద్రాచలం వద్ద మళ్లీ పెరిగిన వరద

**- మొదటి ప్రమాద హెచ్చరిక జారీ**

**తొలి అక్షరం/భద్రాచలం,సెప్టెంబర్10:** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం మళ్లీ పెరుగుతున్నది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎగువన నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. దీంతో సోమవారం నుంచి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతూ వస్తున్నది. మంగళవారం ఉదయం 45 అడుగులు దాటింది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీచేశారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద 9 లక్షల 46 వేల 412 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదలవుతోంది. వరద మరింత పెరిగే అవకాశం ఉండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీచేశారు. కాగా, భారీ వర్షాలతో ప్రాజెక్టులన్నీ నిండుకుండలుగా మారాయి. దీంతో అధికారులు గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో గోదావరి వరద అంతకంతకూ పెరుగుతున్నది. ఇంద్రావతి, ప్రాణహిత నదుల నుంచి గోదావరిలోకి లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్? నుంచి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతున్నది. సోమవారం నుంచి లక్షన్నర క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న గోదావరిలోకి అధికారులు విడుదల చేస్తున్నారు. కాగా, గోదావరి ప్రవాహం 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరికను జారీచేయనున్నారు.

## వరద నష్టంపై కేంద్రానికి మధ్యంతర నివేదిక

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్10:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వరద పరిస్థితుల్ని ఆమెకు వివరించారు. వరద నష్టంపై మధ్యంతర నివేదికను అందజేశారు. రాష్ట్రంలో కేంద్రబృందాలు పర్యటిస్తున్నాయని తెలిపారు. వరదలపై మరో నివేదికను వారంలోగా ఇస్తామని చెప్పారు. భేటీ అనంతరం పయ్యావుల మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి సతిమణి శ్వేత అనారోగ్యంతో మృతి

**- శ్వేత పార్థివ దేహానికి నివాళులు అర్పించిన రాష్ట్ర మాజీ మంత్రి హరిష్ రావు - పలువురు రాజకీయ ప్రముఖులు - సీఎం రేవంత్ రెడ్డి,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సంతాపం వ్యక్తం చేశారు - స్వగ్రామం అవంచలో అంత్యక్రియలు - శోకసంద్రంలో మునిగిపోయిన ఉమ్మడి పాలమూరు ప్రజలు**





**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,సెప్టెంబర్10:** రాష్ట్ర మాజీ మంత్రి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి లక్ష్మారెడ్డి సతిమణి శ్వేత లక్ష్మారెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు చెన్నై లోని ఒ ప్రైయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచారు,ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి స్వగ్రామం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం అవంచ గ్రామంలో పార్థివ దేహాన్ని చెన్నై నుంచి అంబులెన్స్ లో మంగళవారం ఉదయం తరలించారు ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజి పెట్ మండలం అవంచ గ్రామానికి రాష్ట్ర మాజీ మంత్రి హరిష్ రావు చేరుకుని, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. బాధలో ఉన్న లక్ష్మారెడ్డి ధైర్యం చెప్పి ఓదార్చారు. శ్వేతారెడ్డి గారికి నివాళులర్పించిన వారిలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె అరుణ,ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి,కుచకుళ్ల రాజేష్ రెడ్డి,అనిరుధ్ రెడ్డి,కసిరెడ్డి నారాయణ రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్, మాజీ ఎమ్మెల్యేలు ఎర్ర శేఖర్,చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సురేందర్, జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, రాజేందర్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, రజిని, ఇంతియాజ్, ఇతర నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.సిఎం ఎక్స్‌లో మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి సతిమణి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మాజీ సిఎం కేసిఆర్ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతిమణి శ్వేత రెడ్డి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాను అని ప్రకటించారు, చాలా బాధాకరం అని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు మాజీ సిఎం కేసిఆర్ ప్రకటించారు.

## తోటి విద్యుత్ ప్రైవేటు కార్మికునికి విద్యుత్ సిబ్బంది ఆర్థిక సాయం

**- విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రవికుమార్**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్10:** తిరుమలాయ పాలెం మండలం లో ఎంతో కాలం గా సిబ్బంది కి చేదోడు వాదోడుగా పనిచేస్తున్న బీల్య అనే ప్రైవేటు వర్కర్ కు ఈ మధ్య కాలం లో భార్య చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న సందర్భం లో చేయుతగా నిలుస్తూ, తనకు తిరుమలాయపాలెం, ఏ ఈ రవి కుమార్ ఆధ్వర్యం లో సిబ్బంది తోటి విద్యుత్ సిబ్బంది ఏకమై ఆ కార్మికునికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.ద

## మాజీ కార్పొరేటర్‌కి నివాళులర్పించినా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్10:** వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు గారి బాబాయ్ పిన్నింటి రామారావు గారు ఇటీవల మరణించడంతో నేడు ఆయన దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, మరియు పర్వతగిరి గ్రామ పార్టీ అధ్యక్షుడు రామచంద్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు బొజ్జ భాస్కర్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే యాకుబ్ పాషా మరియు మాజీ క్యూస్షన్ సర్వర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు


**- చిత్ర పటానికి పూలమాల వేసి నివళులర్పించిన రజక సంఘ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి**



**తొలి అక్షరం/పెద్దవంగర,సెప్టెంబర్10:** మండల కేంద్రమైన పెద్దవంగర గ్రామంలో ని రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు మండల రజక సంఘం అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి పాల్గొని వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేదల వెట్టి చాకిరి విముక్తి కోసం దొరల భూస్వాముల పెత్తందారుల ఆగడాలను అరికట్టడానికి నడుము కట్టి సాయుధరాలై పోరాటం చేసిన తెలంగాణ విరానారి చాకలి బిడ్డ చాకలి ఐలమ్మ , ఆమె పోరాటాలు మరవలేని యని నివాళు లర్పించారు. ఏదునూరి చిన్నన్న, సోమయ్య, యాకయ్య, ఎర్రన్న. బోనగిరి సోమయ్య. రాములమ్మ, యాదమ్మ ,ఏదునూరి యాదమ్మ, పార్వతమ్మ, సైదమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**తొలి అక్షరం/పాపన్నపేట,సెప్టెంబర్10:** పొలం వద్ద విద్యుత్ షాక్ గురై చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పొడిచన్ పల్లి గ్రామంలో మంగళవారం వెలుగు చూసింది.స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన నార్లపల్లి ప్రభు (27) మిషన్ భగీరథ పంపు ఆపరేటర్ గా పనిచేస్తూన్నాడు.గత నెల 25న సాయంత్రం పొలం వద్దకు వెళ్లాడు.పొలంలో ఉన్న మోటారును రిపేర్ చేస్తుండగా కరెంట్ షాక్ కు గురయ్యాడు.అక్కడే ఉన్న స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని చికిత్స నిమిత్తం మెదక్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. అక్కడి నుండి గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మృతి చెందాడు.తండ్రి ముత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**- రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం**




**తొలి అక్షరం/ నర్సింహులపేట, సెప్టెంబర్10:** నేతన్నల రుణమాఫీపై పద్మశాలీలు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద మండల పద్మశాలీల ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు 30కోట్ల రుణమాఫీ ప్రకటనపై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పద్మశాలీ మండల అధ్యక్షుడు బత్తుల రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల యాకయ్య మాట్లాడుతూ ఒక్క చేనేత కార్మికులకు మాత్రమే కాకుండా బ్యాంకుల్లో తీసుకున్న ప్రతి పద్మశాలీల రుణానికి మాఫీ వర్తింప చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు రామకృష్ణ, అలువాల శ్రీనివాస్,దూరు యాకయ్య,పద్మశాలీలు బాల్నే శ్రీనివాస్,కూరపాటి శ్రీనివాస్, సుధాకర్,యాదగిరి, వెంకన్న,నర్సయ్య, ఉమేష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


## సర్పంచ్ ఎన్నిక జరిగినట్లుగా వచ్చిన కథనాలపై విచారణ జరిపిన ఎంపిడిఓ,తాసీల్దార్,ఎంపిఓ



**తొలి అక్షరం/ పర్వతగిరి, సెప్టెంబర్10:**పర్వతగిరి మండలం సికే తండ గ్రామ పంచాయతీ పై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈరోజు ఎంపిడిఓ మాలోతు శంకర్ నాయక్ తహసీల్దార్ వెంకట స్వామి మరియు ఎంపిఓ పాక శ్రీనివాస్ సికే తండ గ్రామ పంచాయతీ వద్ద విచారణ చేపట్టగా సంబంధిత ధారావత్ బాలాజీ మరియు ఇతర గ్రామ పెద్దలు ప్రజలందరి సమక్షంలో ఎలాంటి సర్పంచ్ ఎన్నిక విషయం మాట్లాడుకోలేదని మరియు గ్రామానికి సంబంధించిన మూడు గుళ్లు నిర్మించుటకు కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకుని విరాళాల ద్వారా సేకరించి నిర్మిస్తామని మరియు మిగిలిన డబ్బులు ఇంటింటికీ పంచుతామని అంతే తప్ప నాకు ఎలాంటి పదవుల కోసం కాదని, ఎలాంటి అగ్రిమెంట్లు ఏవి చర్చించలేదని తెలుపుతూ వాంగ్మూలం ఇచ్చినాడు. కావున ఇట్టి విషయాన్ని పై అధికారులకు తదుపరి చర్యల నిమిత్తం పంపనైనది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాలోతు శంకర్ నాయక్ తహసీల్దార్ వెంకట స్వామి,ఎంపిఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వం అయిన మా మొర ఆలకించన

**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్10:** వడ్లకొండ గ్రామ రైతులు కన్నె రవీందర్, గుర్రాల సాంబయ్య ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామ శివారులో రైతు కన్నె రవీందర్ తండ్రి కొమురయ్యకు 24 గుంటల పట్టా భూమి కలదు.అలాగే అదే గ్రామానికి చెందిన గుర్రాల సాంబయ్య తండ్రి వెంకటయ్య కు 36 గుంటల పట్టా భూమి కలదు.వీరు ఇద్దరూ రైతుల భూమి ఖాతా నెంబర్ ప్రకారం పాసుబుక్ జారీ చేయబడినది. కానీ పట్టా పాస్ బుక్ నందు భూమి వివరణలో తప్పుగా సీలింగ్ పట్టా అని నమోదయింది.భూమి వివరణలో పట్టా భూమిగా సరి చేయగలరని 2022 సంవత్సరం నుండి నేటి వరకు దాదాపు మూడు సంవత్సరాలుగా రెవెన్యూ ఆఫీసు,కలెక్టర్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ పలుమార్లు అర్జీలు పెట్టిన సమస్య పరిష్కారం కావడం లేదు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలు మాకు శాపాలుగా మారాయి ప్రభుత్వం మారితే నా సమస్య పరిష్కార అవుతుందని ఆశతో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించుకున్నామని ఇప్పటికైనా ముఖ్యమంత్రి తమకు సమస్య గుర్తించి ధరణిని రద్దుచేసి మా సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని తెలిపారు.



## వరద బాధితుల పట్ల స్వచ్ఛంద సంస్థల దాతృత్వం

**- బట్టలు నిత్యావసర వస్తువుల పంపిణీ**



**తొలి అక్షరం/ నెల్లికుదురు, సెప్టెంబర్10:** ఇటీవల తుఫాను తాకిడికి ముంపునకు గురియేన బాధితుల పట్ల స్వచ్ఛంద సంస్థలు తమదాతృత్వం చాటుకున్నాయి. మంగళ వారం మండలంలోని రావిరాల గ్రామంలో రైతు స్వరాజ్య వేదిక (అరెస్వీ) ఏ ఐ డి(అమెరికా సంస్థ) ఆర్డిఎస్ఎస్ వారి ఆర్థిక సహకారంతో వరద బాధితులకు నిత్యావసర సరుకులు,బట్టలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా రూరల్ డెవలప్ మెంట్ సోషల్ సర్వీసెస్ (ఆర్డిఎస్ఎస్) రైతు స్వరాజ్య వేదిక (ఆర్ ఎస్ వి)ప్రతినిధులు రణబోతు శ్రీనివాస్,వేమిశెట్టి నవీన్,సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, టిపిటి ఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి విపత్తు వలన కోలుకోలేని విధంగా నష్టపోయిన వారికి దాతలు మానవతా దృక్పథంతో స్పందించి సహకారం అందించాలని కోరారు.ఆపదలో వున్న వారికి అందించే సహాయం ఎంత చిన్నదైనా వారికి మేము తోడున్నామనే ఆత్మ స్థైర్యం కల్పిస్తుందన్నారు. గ్రామాల్లో 100 బాధిత కుటుంబాలకు 5కేజి ల బియ్యం, 1 కేజి మంచినూనే, 1కేజి పప్పు, 1కేజి ఉల్లిగడ్డలు, 1/4 కేజి చింతపండు తోపాటు చద్దర్లు , బెడ్ షీట్లు,చీరలు పంపిణిచేయడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిడీ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు,పివైఎల్ జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్, ఐఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి శివ్వారపు శ్రీధర్, పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షులు మాదారపు నాగరాజు,రావిరాల మాజీ సర్పంచ్ భట్టు బిన్నమ్మ, పసలాది ప్రసాద్,ఇరుగు అనిల్, కొదుమూరి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- మాజీ ఎమ్మెల్యే బాణోత్ శంకర్ నాయక్**

**- వరద బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ**



**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్10:** వరద బాధితులకు ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళ వారం మండలంలోని రావిరాల గ్రామంలో వరదబాదితులకు మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు సహాయంతో ఇటీవల కురిసిన భారీ వర్షల నేపథ్యంలో వరదల వల్ల నష్టపోయిన సుమారు 150 బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడం ప్రభుత్వం అధికారులు యుద్ధ ప్రాతిపదికన గ్రామాలలో చర్యలు చేపట్టాలని,మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ప్రభుత్వం ప్రకటించి తక్షణ సహాయని వరద బాధితులకు అందజేయాలన్నారు. గృహాలు వరదాకిడికి కొట్టుకొని పోయిన వారికి గృహాలు మంజూరి చేసి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావ్ మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంక రెడ్డి ఆకుల జగ్గయ్య బిక్కు నాయక్ విజయ్ బత్తిని అనిల్ భానోత్ భీముడు పులి రామచంద్రు ఆదిరెడ్డి కత్తులు ఎలేందర్ బాలు నాయక్ భోజ్య నాయక్ శ్రీనివాస్ ఎడ్ల మహేష్ చారి శ్రీకాంత్ వెంకన్న సురేష్ నాయక్ లక్ష్మణ్ నాయక్ వినోద్ మానిసింగ్ అజీత్ మురళి శ్రీను ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాలు

**- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**




**తొలి అక్షరం/కురవి,సెప్టెంబర్10:** భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన మహోత్తర తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు.సిపిఐ కురవి మండల కార్యవర్గ సమావేశం పార్టీ కార్యాలయం లో జరగగా ముఖ్య అతిధిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దొరల,దేశ్ ముక్ ల దోపిడీ, పీడన, నిజాం రాక్షస పాలనపై సాగిన పోరాటాన్ని,ఆ వీర పోరాటం తో ఏ లాంటి సంబంధం లేని భాజపా, చరిత్రను వక్రీకరిస్తూ మసీపూసి మారేడు కాయలు చేస్తూ,హిందూ ముస్లిం పోరాటంగాచిత్రకరిస్తూ బోగస్ ప్రచారాన్ని నిర్వహించడాన్ని కమ్యూనిస్టులుగా మనం తిప్పి కొట్టి, మట్టి మనుషుల యదార్థ వీరచిత పోరాటాన్ని పెద్ద ఎత్తున సమావేశాల ద్వార ప్రజలకు తెలియజేయాలనీ కోరారు.విసునూరు రామచంద్రారెడ్డి దొర దోపిడీని వ్యతిరేకిస్తూ తన ఇల్లును కమ్యూనిస్టు కార్యాలయంగా మార్చి, కొడుకులను కమ్యూనిస్టు దళ నాయకులు చేసి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి పీడన, అచివేతకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ 39 వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య,కన్నే వెంకన్న నిలుగొండ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2కోట్లు అందజేసిన ఖమ్మం ఎంపీ

**- హైదరాబాద్ రేస్ క్లబ్ తరపున మరో డైరెక్టర్ నరసింహా రెడ్డితో కలిసి సీఎంకు చెక్కు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పీ.సైదులు),సెప్టెంబర్10:** ఇటీవలి భారీ వర్షాలు, వరదలకు పలు ప్రాంతాల్లో ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లగా..వారిని ఆదుకునేందుకు.. ప్రభుత్వానికి తనవంతుగా చేయూత నిచ్చేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ముందుకొచ్చారు. హైదరాబాద్ రేస్ క్లబ్ డైరెక్టర్ అయిన ఎంపీ మరో డైరెక్టర్ నరసింహా రెడ్డి తో వెళ్లి ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిశారు. రేస్ క్లబ్ తరఫున రూ.2కోట్ల విరాళ చెక్కును ఇచ్చారు. వరద బాధితుల కోసం పెద్దమొత్తంలో అందజేయడం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేసి.. వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో నేటి మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించాలి

**- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు**



**తొలి అక్షరం/కురవి,సెప్టెంబర్10:** ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వీరనారి కామ్రేడ్ చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా,. కురవి మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం నైజాం రజాకార్లతో, రామచంద్రారెడ్డి లాంటి దొరలతో పోరాడి., దొర దోపిడిని వ్యతిరేకిస్తూ.. తన ఇల్లును కమ్యూనిస్టు కార్యాలయంగా మార్చి., కొడుకులను కమ్యూనిస్టు దళ నాయకులను చేసి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి పీడన, అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ. మరియు ముఖ్యంగా వెట్టిచాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించారు. నేటి ఈ సమాజంలో మహిళల పట్ల అనేక అత్యాచారాలు జరుగుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తూ.. ఫోక్సో,నిర్భయ లాంటి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్,గణేష్,వినీల్, భరత్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు మహా అన్నదానం చేసిన ఖలీల్ బ్రదర్స్

**- ఆకేరు ఉగ్రరూపానికి నష్టపోయిన ఉల్లేపల్లి గ్రామం**

**తొలి అక్షరం/మానుకోట,సెప్టెంబర్10:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామం ఆకేరు ఉగ్రరూపానికి అక్కడి ప్రజలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిపోయారు.కావున మంగళవారం రోజున ఖలీల్ బ్రదర్స్ మరియు నన్నేసాబ్ సాహెబ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అక్రమ్ చోటు టీం ఉల్లేపల్లి గ్రామంలోని వరద బాధితులకు అన్నదానం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి విపత్కర పరిస్థితిలో వరద బాధితులు ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.వరద బాధితులకు సహాయ సహకారాలు,నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు.ఇంకా స్వచ్ఛంద సంస్థలు ఉంటే వరద ప్రభావానికి అధికంగా నష్టపోయిన బాధితులకు సహకారాన్ని అందజేయాలన్నారు.వాళ్లకు జరిగిన నష్టం అధికంగా ఉన్న మన వంతు సహాయాన్ని అందించి ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ప్రభాకర్,శ్రీను,వరద బాధితులు,గ్రామస్తులు పాల్గొన్నారు.




# కామ్రేడ్ ముద్దం చెన్న కృష్ణారెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరనిలోటు

**- జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి.విజయ సారధి సిపిఐ**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, సెప్టెంబర్10:** తొర్రూరు మండలం అమ్మపురం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సీనియర్ నాయకులు కామ్రేడ్ ముద్దం చెన్న కృష్ణారెడ్డి మరణించిన సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ లిసిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ... అమ్మాపురం గ్రామ సిపిఐ సీనియర్ నాయకులు సుదీర్ఘకాలం గ్రామ కార్యదర్శిగా పనిచేసే గ్రామంలో కమ్యూనిస్టు పార్టీనీ బలోపేతం చేసిన వ్యక్తి కామ్రేడ్ ముద్దం చెన్న కృష్ణారెడ్డి,భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ కార్యదర్శిగా మండల సమితి సభ్యులుగా పేరు ప్రాకృతలను సంపాదించుకున్నారని వారి కుటుంబం భారత కమ్యూనిస్టు పార్టీకి ఎంతగానో సేవలు అందించారని అలాంటి నికార్సైన కామ్రేడ్లు ను పోగొట్టుకోవడం భారత కమ్యూనిస్టు పార్టీ తీరనీ లోటని ఆయన ఆశయ సాధన తో ముందుకు సాగుతామని వారు తెలిపారు. తొర్రూరు మండలంలో అమ్మపురం గ్రామం అంటేనే సిపిఐ పార్టీకి పెట్టిన కోటగా ఉన్నటువంటి గ్రామాల్లో చెన్న కృష్ణారెడ్డి గారు పార్టీకి అందించిన సేవలు మరువరానివని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ వారి కుటుంబానికి సిపిఐ పార్టీ అండదండలు అందిస్తుందని మనోధైర్యంతో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఓమ బిక్షపతి వారిపెల్లి వెంకన్న సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ గ్రామ మాజీ సర్పంచులు గూడేల్లి ఐలయ్య, మామిళ్ళపల్లి రమేష్ గ్రామ కార్యదర్శి బూరుగు యాదగిరి గణపురంలక్ష్మణ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గూడెల్లి ఎల్లయ్య డీహెచ్పీఎస్ నాయకులు గ్రామ నాయకులు పబ్బు ఏకాంతా చారి, పంజాలపాపయ్య, సంకినేని బిక్షం, కోటగిరి కాంతం, కోటగిరి కృష్ణ, బొమ్మెర ఎల్లయ్య, మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 65 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన దయాకర్ రెడ్డి




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), సెప్టెంబర్10:** ప్రయివేటు, కార్పొరేట్ హాస్పిటల్లలో చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల చెక్కులతో పాటు వైరా నియోజకవర్గంలోని సింగరేణి , మధిర నియోజకవర్గంలోని చింతకాని, ముదిగొండ మండలాలకు సంబంధించిన మొత్తం 65 మంది చెక్కులను లబ్దిదారులకు క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని తెలిపారు. అర్హులందరికీ జాప్యం లేకుండా.. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, జిల్లా నాయకులు చావా శివరామ కృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, మద్ది కిషోర్ రెడ్డి, మందపల్లి నాగమణి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెంపటి రవి, శేఖర్ రెడ్డి, నాగేశ్వరరావు, డీవీఆర్ బాబు, ఉమ్మినేని కృష్ణ, ఇమ్మడి తిరుపతి రావు, కోట వెంకటేశ్వర్లు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయాన్ని నిలదీసిన శివంగి చాకలి ఐలమ్మ

**- 39వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన కెవిపిఎస్ నాయకులు**

**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్10:** నర్సింహులపేటమండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారుఅనంతరం కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్ మాట్లాడుతూ తెలంగాణలో పటేల్ పట్వారిలకు దీటుగా నిలబడి ఆత్మగౌర పోరాట రణ నినాదాన్ని వినిపించి దుర్భర బతుకులకు చర్మ గీతం పాడేందుకు నడుం బిగించింది చాకలి ఐలమ్మ. దొరలను గడిల నుంచి ఉరికించిన వీర వనిత తెలంగాణ పౌరుషాన్ని త్యాగాన్ని పోరాటాన్ని భావితరాలకు అందించి ఉద్యమస్ఫూర్తిని రగిలించిన పోరాట యోధురాలని కొనియాడారు. సమాజంలో గౌరవంగా బతకాలన్న తపనతో 35 ఎకరాల భూమిని ఆ రోజుల్లో కౌలుకు తీసుకొని వ్యవసాయం ప్రారంభించిన ధీరవనిత ఐలమ్మ శ్రమనే పెట్టుబడిగా పెట్టి ప్రజలతో మమేకమై కులవృత్తిదారులకు చేదోడు వాదోడుగా నిలిచిందన్నారు ఇది దొరలకు భూస్వాములకు పెత్తందారులకు రుచించలేక ఆధిపత్యాన్ని చలాయిస్తున్న దేశముఖ్ అండతో విస్నూర్ దొర ఐలమ్మ పై దాడులకు దిగిన బెదరకుండా ఎర్రజెండా చేతపట్టి వీరోచిత పోరాటం చేసిందని అన్నారు నేటి సమాజానికి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలోజాటోత్ సురేష్ వీరగాని ముత్తయ్య బత్తుల రమేష్ పూలమ్మ మొగులగాని యాదగిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి "చట్ల సంతోష్"



**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్10:** నెల్లికుదురు,మండలం నైనాల గ్రామానికి చెందిన చట్ల సంతోష్ ను జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి గా నియమించారు.జిల్లా అధ్యక్షులు ఎలమంచి వెంకటేశ్వరరావు ఓవిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాన్నిఅందుకున్నారు.చట్ల సంతోష్ మాట్లాడుతూ...నా నియామాకానికి సహకరించిన జిల్లా కార్యవర్గానికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజవర్ధన్ రెడ్డి కి,జిల్లా కార్యవర్గ సభ్యులు చందు రాజ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు వద్ధి భవాని ప్రసాద్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల శివసాయి ఎస్సీ మోర్చా మండల నాయకులు ఆర్ఎస్ సురేష్ రావిరాల బూత్ అధ్యక్షులు తాళ్లపల్లి సాగర్ లాకు కృతజ్ఞతలు తెలియ జేస్తు, గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

# ఉపాధ్యాయుల సేవలో పిఆర్టియు

**- పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం**




**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్10:** ఉపాధ్యాయుల సేవలో పి ఆర్ టియు సంఘం ముందు ఉంటుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎర్ర పూర్ణచందర్ పేర్కొన్నారు. మంగళవారం పిఆర్టియు నరసింహుల పేట మండల సంఘం ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలు చెందిన ఉపాధ్యాయులను తలసి టిఆర్టియు సభ్యత్వ నమోదును చేపట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై పిఆర్టియు వెన్నంటే ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ, సంఘం నాయకులు మహిపాల్, నట్ట శేఖర్, లచ్చు, నాగేష్ కాంప్లెక్స్ హెచ్ఎం జానకి సుమన, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంభానికి చేయూత

**- పది వేలు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**



**తొలిఅక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్10:** దళిత నిరుపేద కుటుంభానికి ఆర్థిక సాయం అందజేసి చేయూత నిచ్చారు.మండలంలోని రామన్న గూడెం గ్రామానికి చెందిన చందపాక ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకొని, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబం దీనావస్థ స్థితిని చూసి చలించిపోయి కుటుంబ సభ్యులకు పదివేలు ఆర్థిక సాయం అంద జేశారు.ఆర్థిక సాయం అందజేసి వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,నాయకులు పాశం వీరయ్య,చీకటి జగదీష్ గౌడ్ ,సుంకర శ్రీను,పెరుమాండ్ల మురళి,బండి శ్రీను,సుధాకర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ లియాండ్ బైకు డికోట్టుకొని శ్రీరామ్ వెంకన్న మృతి

**తొలి అక్షరం/పెద్దవంగర,సెప్టెంబర్10:** మండలం లోని ఉప్పరగూడెం నుండి బైకు పై వస్తున్న సమయంలో అశోక్ లియాండ్ వెకిల్ బైక్ డికొని మృతి చెందిన శ్రీరాం వెంకన్న సాయంత్రం 8 గంటలకు ఉప్పరగూడెం నుండి వెంకన్న తన బంధువు పెద్దవంగర ఎక్స్ రోడ్ దగ్గరికి నుండి ఆ వ్యక్తి హైదరాబాద్ వెళుతుండగా పంపియడానికి వచ్చి పెద్దవంగర ఎక్స్ రోడ్ దగ్గర దింపాడు. దింపి మళ్లీ ఉప్పరగూడెం వెళ్తుండగా వెళ్లే మార్గంలో మూలమలుపు ఉండగా అశోక్ లియాండ్ వెకిల్ బైక్ వెంకన్న బైకు రెండు టీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు వివరాలు తెలియాల్సి ఉంది.



# ఎర్రజెండా ఆశయ సాధన కోసం కార్యకర్తలు కంకణ బదులు కావాలి


## - సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బండి రమేష్

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్10:** ఎర్రజెండా ఆశయ సాధన కోసం కార్యకర్తలు కంకణ బద్దులు కావాలి ఘనంగా ప్రారంభమైన బచ్చోడు గ్రామ శాఖ మహాసభలు హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండి రమేష్ తిరుమలయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో సిపిఎం శాఖ మహాసభలు ఘనంగా ప్రారంభమైనవి ముందుగా పార్టీ జెండాను సిపిఎం సీనియర్ నాయకుడు తాటికొండ అనంత చారి ఎగరవేశారు ముందుగా ప్రదర్శన నిర్వహించారు అనంతరం సభకు అధ్యక్షులుగా బింగి రమేష్ అధ్యక్ష వహించారు ఈ యొక్క సభను ఉద్దేశించి బండి రమేష్ మాట్లాడుతూ ఎంతో మంది అమరవీరుల రక్తంతో తడిసి ముద్దయిన ఎర్రజెండా దాని ఆశయ సాధన కోసం కార్యకర్తలందరూ కంకణ బద్ధులై పనిచేసి ఎర్రజెండాను ముందుకు తీసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు గ్రామాల్లో పార్టీ విస్తీర్ణ కోసం కార్యకర్తలందరూ కష్టపడి పనిచేసి ఉద్యమాన్ని నిర్మించాలని ఆయన కార్యకర్తలతో అన్నారు అనంతరం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా గుండమల్ల ఉపేందర్ నువ్వు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అంగిరేకుల నరసయ్య బింగి రమేష్ గుండమల్ల ఉపేందర్ వర్షిపుంగు వీరన్న తాటికొండ ధర్మాచారి సనాతన చారి సత్యనారాయణ చారి ఎన్నబోయిన వెంకన్న ఐదువ జిల్లా నాయకురాలు దొండేటి సుగుణమ్మ కుమ్మరి కుంట్ల లాలయ్య కుమ్మరి కుంట్ల వెంకన్న దీకొండ అరవయ్య ఎరుకల గోవర్ధన్ అనంతుల విష్ణు సకినాల బజార్ అంగిరేకుల లింగయ్య నర్సింగి యాదగిరి నాగమణి అంగిరేకుల జ్యోతి గుండుమల్ల హేమలత తదితరులు పాల్గొన్నారు.



# జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్10:** జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన నరసింహుల పేట మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో మెడికేర్ మల్టీ స్పెషల్ హాస్పిటల్ తొర్రూరు వారి సౌజన్యంతో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది గ్రామపంచాయతీ సెక్రటరీ మద్ది వినోద్ కుమార్ మాట్లాడుతూ జన వికాస చేసే కార్యక్రమాలను అభినందిస్తూ ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నుంచి రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి కూడా ఉన్నదని తెలియజేశారు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ఈరోజు ఏర్పాటు చేసినటువంటి ఆరోగ్య శిబిరంలో 170 మందికి బిపి షుగర్ టెస్టులు కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది మెడికేర్ హాస్పిటల్ వైద్య బృందానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.హాస్పిటల్ బృందం డాక్టర్ నరేష్ డైరెక్టర్ కిరణ్ సందీప్ సంధ్య చరణ్నిఖిల్ అజయ్ ఆప్టికల్స్ కారోబార్ షబ్బీర్ సలుగు నరసయ్య ఆశ వర్కర్ శ్రీలతల మాజీసర్పంచి వెంకటేశ్వర్లు. క్ష్మీనారాయణ .గోపి లీడర్లు సెంటర్ మేనేజర్ కంగునూరు సుకన్య. కోఆర్డినేటర్ గుగ్గిళ్ళ స్వరూప రాణి .గ్రామస్తులు తోపాటు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేయండి

## - ఆదమరిస్తే వేటు తప్పదు - ప్రతి గడపకు వెళ్ళి,నష్టాన్ని అంచనా వేయండి - అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు

**తొలిఅక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్10:** భారీ వర్షాల వాళ్ళ నష్టపోయినటువంటి ప్రజల కోసం పనిచేయండి,లేదా ఆదమరిస్తే వేటు తప్పదు అని ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్అధికారులుహెచ్చరించారు.మంగళ వారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారుల తో జరిగిన అత్యవసర రివ్యూ మీటింగ్ కార్యక్రమంలొ పాల్గొని ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యలో ఉండండి ప్రజల కోసం పని చేయండి, ఆదమరిస్తే వేటు తప్పదు.కష్ట కాలంలో ప్రతి అధికారి ప్రజలకు రైతులకు అండగా నిలవండి, నష్టపోయిన ప్రతి ఇంటి గడపకు వెళ్ళండి, గ్రామాల్లో తాగునీటి సమస్య ఉండకూడదు తక్షణమే చొరవ చూపాలన్నారు.గ్రామంలో ఉన్నటువంటి రైతులు గాని నష్టపోయినటువంటి ప్రజలు గాని నాకు కాల్ ఫోన్ చేసి ఫిర్యాదు అయితే మాత్రం ఆ యొక్క గ్రామ అధికారుల పైన మండల అధికారుల పైన సీరియస్ యాక్షన్ ఉంటుందని వారికి మెమోలు జారీ చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో భారీ స్థాయిలో వర్షపాతం నమోదవడం భారీ వర్షాల వల్ల చెరువుల గొలుసు కట్టాలు తెగిపోవడంతో నెల్లికుదురు మండల కేంద్రంలోని గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలు అలాగే రైతులు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అలాగే వారు వారి యొక్క జీవన గమనాన్ని పూర్తిగా, కోల్పోయారని అవేదన వ్యక్తం చేశారు.వరదలతో నష్టపోయినటు వంటి బాధితులు పశువులు ,గొర్రెలు గానీ పంట పొలాలు గాని ఆస్తి నష్టంగానీ ఇతర నష్టాలని క్షుణ్ణంగా సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు ఎమ్మార్వోల , సంబంధిత ఏఈతో డిఈతో సర్వే చేపించుకొని పూర్తినివేదికను సమర్పించాలన్నారు,గ్రామాలలో పారుశుద్యపనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపి డి ఓ బాలరాజు,స్థానిక ఎస్సై రమేష్ బాబు వ్యవసాయాధికారి యాస్మిన్,వివిధ అగ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలి: సూపర్వైజర్ శ్రీదేవి



**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్10:** గర్భిణులు, బాలింతలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని సూపర్వైజర్ శ్రీదేవి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో పోషణ మాసం సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పోషక విలువ లు గల ఆహారాన్ని తీసుకుంటే బిడ్డ ఎదుగుదల బాగుంటుందన్నారు. పాలు, గుడ్డు ఆకు కూరలు, పప్పు దినుసులు వం టి ఆహార పదార్థాలను తీసుకుంటే తల్లిబిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ప్రసన్నకుమారి, అంగన్వాడి టీచర్లు లలిత, శ్రావణి, సుహాసిని, సరోజన, హరిత, విజయ, ఆశ వెంకటలక్ష్మి, ఆయాలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# పిండిప్రోలులో మన ఖమ్మం కోసం విరాళాల సేకరణ

## - పంచాయతీ కార్యదర్శి బానోత్ బాలాజీ నాయక్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం సెప్టెంబర్10:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాలో అనేక ప్రాంతాల్లో వరద బీభత్సానికి వేలాది వేలాది ఇండ్లు కొట్టకపోయిన నిరాశ్రయులను ఆదుకునేందుకు మంగళవారం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో మన ఖమ్మం కోసం నేను అనే కార్యక్రమంలో పిండిప్రోలు గ్రామంలో వరద బాధితుల సహాయ నిధి కోసం విరాళాలు సేకరిస్తున్న పిండిప్రోలు పంచాయతీ కార్యదర్శి భానోత్ బాలాజీ నాయక్ గ్రామపంచాయతీ సిబ్బంది మేగడ సైదులు నాగండ్ల పుల్లయ్య కత్తుల బిక్షం మరియు ఐకెపి సిబ్బంది కమ్మ కోమటి రమాదేవి ఆశ వర్కర్ గోగినపల్లి జ్యోతి సంక బుడ్డి సుజాత పప్పుల కస్తూరి గ్రామంలో వివోఏలు గ్రామ దీపికలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం వల్ల యువకుడు వెన్నమల్ల సాయి చందు దుర్మరణం

## - సాయి చందు కుటుంబాన్ని పరామర్శించిన మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంతేటి వీరభద్రయ్య

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్10:** అధికారుల నిర్లక్ష్యం వల్ల 27 సంవత్సరాల యువకుడు వెన్నమల్ల సాయి చందు దుర్మరణం చెందాడని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంతెటి వీరభద్రయ్య ఆరోపించారు మంగళవారం మండల పరిధిలోని రఘునాథపాలెం గ్రామంలో వెన్నెముల సాయి చందు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంతెటి వీరభద్రయ్య మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు ఊరి చివరలో పెట్రోల్ బంకు వద్ద అకాల వర్షాలు కారణంగా వరద ఉధృతికి ఆర్ఎన్బి రోడ్డు తెగిపోవడం జరిగింది. ఆర్ అండ్ బి ప్రభుత్వ అధికారులు గానీ గ్రామపంచాయతీ సిబ్బంది గాని తెగిపోయిన రోడ్డు వద్ద నిర్లక్ష్యంతో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయనందున. రఘునాధపాలెం గ్రామానికి చెందిన వెన్నెపల్లి సాయి చందు అనే యువకుడు కుటుంబ అవసరాల నిమిత్తం మరిపెడ బంగ్లా పోయి పనులు ముగించుకొని తిరిగి సాయంత్రం సుమారు ఎనిమిది గంటల సమయాన ఇంటికి పోవుసున్న క్రమంలో రహదారి తెగిపోయిన విషయం గమనించని వారు ఆ గోతిలో పడిపోయి త్రివరంగా గాయపడ్డారు. గ్రామస్తులు 108కి ఫోన్ చేయగా 108 లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికి పరిస్థితి విసరించడంతో హైదరాబాద్కు రిఫర్ చేయడం జరిగింది. హైదరాబాద్ వెళుతుండగా మార్గమధ్యంలోనే మరణించినారు.మాల మహానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు వెంకటేశ్వర్లు తిరుమలాయపాలెం మండల మాల మహానాడు గౌరవ సలహాదారుడు నీరుడు లాజర్ మండల ప్రధాన కార్యదర్శి కాశి మల్ల మహేంద్ర నాథ్ మండల నాయకులు మెట్టు ఆంజనేయులు గండ మల్ల ఉపేందర్ మోటమర్రి లింగయ్య తదితరులు పాల్గొని వెన్నె మల్ల సాయి చందు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. మరియు వారి కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేసినారు.




# నష్టపోయిన ప్రతి కుటుంభానికి న్యాయం చేస్తాం

## - స్వచ్ఛంద సంస్థల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ - ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్

**తొలిఅక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్10:** తుఫాన్ వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి బాధితునికి న్యాయంచేస్తాంఅని ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు.మంగళ వారం మండలంలోని రావిరాల గ్రామంలో భారీ వరధల కారణంగా నష్టపోయినటువంటి పేద ప్రజలకు స్వచ్ఛంద సంస్థల ద్వారా నిత్యవసర సరుకులను ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అంతరం జరిగిన సమావేశంలో విద్యా హెర్బ్స్ సంస్థ ఫౌండర్ కె.శ్యామ్ ప్రసాద్ సహకారంతో 120 మంది కుటుంబాలకు ఇటీవలే కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువు కట్టా తెగిపోవడంతో రావిరాల గ్రామం మొత్తం అతలాకుతలం అవడం వల్ల ప్రజలు రైతులు భారీగా పంట నష్టం ఆస్తి నష్టం పశు నష్టం జరగడంతోచాలించి పోయిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ తదుపరి రోజు నుండి ఆ గ్రామంలో విస్తృతంగా పర్యటించి మంత్రులతో కలెక్టర్లతోఎస్పీలతో నిత్యం ఆ యొక్క గ్రామాన్ని పర్యవేక్షిస్తూ సర్వే నివేదికనను గమనిస్తూ,ఈ భారీ వర్షాల వల్ల నష్టపోయిన పేద ప్రజలకు రైతులకు అండగా నిలుస్తూ గ్రామంలోని నష్టపోయిన కుటుంబాలకుఅందించే విధంగా హైదరాబాదులోని ఎన్జీవోస్, సంస్థలద్వారా ప్రవేట్ స్వచ్ఛంద సంస్థల ద్వారా గత రెండు రోజుల నుండి సుదీర్ఘ చర్చలు నిర్వహించి రావిరాల గ్రామంలోని ఒక్క కుటుంబానికి 3,500 చొప్పున నిత్యవసర సరుకులను రెండు నెలలకు గాను సరిపడే విధంగా నిత్యావసరా వస్తువులను అందించడంజరిగిందన్నారు. కొందరు నాయకులు వారి యొక్క రాజకీయలబ్ది కోసం ప్రజల దగ్గరకు వచ్చి ఫోటోలకు ఫోజులిస్తూ టూరిస్టులు లాగా వెళ్తున్నారని దయచేసి అలాంటి రాజకీయాలుమానుకొనలాన్నారు. ప్రభుత్వంలోని పలు మంత్రులతో సుదీర్ఘ చర్చలు నిర్వహించే భారీగా నష్టపోయినటువంటి ఈ యొక్క గ్రామాన్ని ఆదుకోవాలని తక్షణమే వారికి సహాయ సహకారాలు అందించాలని కోరడంతో వెంటనే స్పందించిన పలు శాఖకల మంత్రివర్యులు ప్రభుత్వం నుండి రావిరాల గ్రామానికి నిత్యవసర సరుకులను ఒక ట్రక్కు ద్వారా పంపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు ,నెల్లికుదురు మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి,జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ,జిల్లా సీనియర్ నాయకులు సత్యాపాల్ రెడ్డి,రాసవెంకట్ రెడ్డి, జిలకర యాలాద్రి మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్ గ్రామ శాఖ అధ్యక్షులు బండపల్లి కృష్ణమూర్తి , నాయకులు యాకన్న, అశోక్,కత్తుల కిష్టయ్య,వెంకన్న, గోరంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.




# వరదబాదిత తోటి జర్నలిస్టుల కుటుంబాలకు జర్నలిస్టుల ఆర్థిక సహాయం

## - రూ.10వేల నగదును అందజేసిన జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్



**తొలి అక్షరం/మరిపెడ,సెప్టెంబర్10:** ఇటీవల కురిసిన వర్షాలు అన్నివర్గాలను అతలాకుతలం చేసాయి.. మరిపెడ మండలం ఉల్లెపల్లిలో వరదబీభత్సంతో ప్రజలు తల్లడిల్లిపోయారు.ఉల్లెపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ తిరుమలరావు, ఉల్లెపల్లితండాకు చెందిన జర్నలిస్ట్ తిరుపతి ల ఇండ్లలోనికి తెల్లవారుజామున 3గంటల ప్రాంతంలో మనిషి నిలివెడు నీరు చేరడంతో కట్టుబట్టలతో బయటకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నారు.ప్రస్తుతం పరిస్థితి కుదుటపడినా.. తీవ్రమైన నష్టం మాత్రం మిగిలింది.. గ్రామంలో సుమారు 120కుటుంబాల పరిస్థితి ఇలాగే ఉంది.జర్నలిస్ట్ లు టియుడబ్ల్యూజే(ఐజేయు) సభ్యులు అయిన వారిరువురికి దైర్యం చెప్పాలనే ఆలోచనతో టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ఆద్వర్యంలో యూనియన్ బృందం ఉల్లెపల్లిలోని వారి ఇండ్లకు వెల్లింది.ఇరువురికి అన్నిరకాలుగా అండగా ఉంటామని దైర్యం చెప్పిన అనంతరంతిరుమలరావు కు రూ.5వేలు,తిరుపతినాయక్ కు రూ.5వేకు మొత్తంగా పదివేలరూపాయల ఆర్థికసహాయాన్ని నగదు రూపంలో వారిద్దరికీ అందజేయడం జరిగింది.తమ ఇబ్బందిని గుర్తించి, ప్రయాణం ఇబ్బందిగా ఉన్న ఉల్లెపల్లికి వచ్చి దైర్యం అందించి, రూ.10వేల నగదు సహాయాన్ని కూడా అందజేసిన టియుడబ్ల్యూజే(ఐజేయు) యూనియన్ అద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కు, రాష్ట్ర, జిల్లా నాయకులకు, మండల బాద్యులకు ఇద్దరు జర్నలిస్ట్ లు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు గందసిరి రవి, జిల్లాసహాయకార్యదర్శి జిన్న లచ్చయ్య, మరిపెడ మండల ప్రధానకార్యదర్శి మచ్చ రాజేష్, కురవి మండలఅద్యక్షులు గుంటి సురేష్, సంఘ బాద్యులు పసునూటి వేణుగోపాల్, పోతుల గోవర్ధన్, బోడ శ్రీనివాస్, ప్రవీణ్ నాయక్, శ్రీకుమార్, శ్రీశైలం, బండి దీపక్ తదితరులు ఉన్నారు.

# సంయుక్తంగా విజయవాడ వరద బాధితులకు చేయూత

## - హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా ఆధ్వర్యంలో...

**తొలి అక్షరం/మరిపెడ,సెప్టెంబర్10:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ముంపునకు గురైన విజయవాడ నగర ప్రజలకు స్థానిక కింగ్స్ ఆర్మీ స్కూలు చైర్మన్, సిఎఫ్సి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎచ్ఆర్సి ఐ జాతీయ అధికార ప్రతినిధి బ్రదర్ డెన్ని(బాబు) ఆధ్వర్యంలో దుప్పట్లు, చీరెలు, టవల్స్ పంచిపెట్టారు. కార్ లో ముంపు ప్రాంతాలకు వెళ్లే వీలు లేక ట్రస్ట్ సభ్యులలో కలిసి ట్రాక్టర్ పై తిరుగుతూ సుమారు లక్ష రూపాయల విలువైన బట్టలు పంచి పెట్టారు.ఈ అందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు కలిగిన ఇలాంటి సందర్భాలలో మనవతావాదులంతా ఏకమై బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.




# అక్షరహాసన్‌తో తనూజ్ వీర్వాణి బ్రేకప్

## - ప్రైవేట్ ఫోటోలు లీకే కారణమని పుకార్లు



కమల్ హాసన్ కుమార్తె అక్షర హాసన్‌తో నాలుగేళ్లు డేటింగ్‌లో ఉన్న తర్వాత బాలీవుడ్ నటుడు తనూజ్ వీర్వాణి ఆమెకు బ్రేకప్ చెప్పారు. తాజాగా వీరి బ్రేకప్‌కు గల కారణాన్ని ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. గతంలో అక్షర హాసన్ ప్రైవేట్ ఫోటోలు ఆన్‌లైన్‌లో లీక్ కావడంపై స్పందించారు. బ్రేకప్ అయిన తర్వాత కూడా నేను అక్షరతో మాట్లాడుతూనే ఉన్నాను. ప్రేమలో ఉన్న వ్యక్తులు పరస్పరం ఒకరినొకరు గౌరవించుకోవాలి. ఒకరికోసం ఒకరు అండగా నిలబడాలి. మా ఇద్దరికీ ఆ విషయంలో విభేదాలు వచ్చాయి. అందుకే విడిపోయాం. ఆమె ప్రైవేటు ఫొటోలు లీక్ అయిన కారణంగా నేను బ్రేకప్ చెప్పలేదు. కానీ.. ఆ వివాదం తర్వాత మా ఇద్దరికీ దూరం పెరిగింది. అవి నా కారణంగా లీక్ అయ్యాయని ఆమె భావించింది. అందుకే అవసరం ఉన్నప్పుడు ఆమె నాకు అండగా నిలబడలేకపోయింది. ఈ విషయంలో నేను ఆమెను నిందించాలని అనుకోవడం లేదు.. ఎందుకంటే ఎవరి కారణాలు వాళ్లకు ఉంటాయని చెప్పారు. గతంలోనూ ఈ విషయంపై తనూజ్ మాట్లాడారు. 'నేను అక్షర ప్రైవేటు ఫొటోలు లీక్ చేసినట్లు ఎన్నో పత్రికల్లో రాశారు. ఈ విషయాన్ని ఆమె ఖండించలేకపోయింది. వ్యక్తిగతంగా నన్ను నమ్మినప్పటికీ బయట ప్రపంచానికి మాత్రం నా తప్పులేదని ఒక్క ప్రకటన కూడా ఇవ్వలేకపోయింది. ఆ విషయంలో ఎంతో బాధపడ్డాను. అక్షర ఫొటోలు లీక్ అవ్వడంపై నిజం ఎప్పటికైనా బయటకు వస్తుందని నమ్ముతున్నానని తనూజ్ వీర్వాణి వివరించారు.


# చిత్రీకరణ ముగింపులో రాజసాబ్




ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న 'రాజా సాబ్' చిత్రీకరణ పరుగులు పెడుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసరాల్లో ప్రభాస్, కథానాయికలు, కొద్దిమంది హాస్యనటులపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. మారుతి దర్శకత్వంలో టి.జి.విశ్వప్రసాద్ నిర్మిస్తున్న చిత్రమిది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌తోపాటు మరో కథానాయిక ఇందులో నటిస్తోంది. హారర్ అంశాలతో కూడిన రొమాంటిక్ చిత్రమిది. ప్రభాస్ స్టైలిష్ అవతారంలో సందడి చేయనున్నారు. ప్రభాస్ చేతిలో చాలా సినిమాలే ఉన్నా, కొంతకాలంగా 'రాజా సాబ్' సినిమాపైనే దృష్టి కేంద్రీకరించారు. దాంతో సినిమా శరవేగంగా సాగుతోంది. వచ్చే వేసవి సందర్భంగా ఏప్రిల్ 10న ఈ సినిమాని పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారు. ప్రభాస్ సినిమాలకు తగ్గట్టుగానే భారీ హంగులతో 'రాజాసాబ్' రూపొందుతోంది. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు.

# యాక్సిడెంట్ అయ్యింది.... కోలుకుంటున్నా

## - ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టిన నటి రష్మిక మందన్నా



సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే...నటి రష్మిక మందన్నా ఈ మధ్య ఎక్కువగా కనిపించడం లేదు. ఆమెపై ఎలాంటి వార్తలు వినిపించలేదు. ఈక్రమంలో తాజాగా రష్మిక మంధన్నానే ముందుకు వచ్చి అసలు విషయాన్ని వెల్లడించింది. గత నెల రోజులుగా నేను యాక్టివ్‌గా లేను. గత నెలలో నాకు యాక్సిడెంట్ అయ్యింది ఇప్పుడు కోలుకున్నాను అంటూ తన ఇన్స్టాలో పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం వైద్యుల సూచన మేరకు ఇంట్లోనే ఉంటున్నానని, త్వరలోనే మళ్లీ షూటింగ్స్ కు హాజరవుతానని రష్మిక తెలిపింది. అంతేకగాక జీవితం చాలా విలువైనది. జాగ్రత్తగా ఉండండి. రేపనేది ఉంటుందో లేదో తెలీదు. హ్యాపీగా జీవించండిస అంటూ తన పోస్ట్‌లో రాసుకొచ్చింది. ఇప్పుడీ పోస్టు సామాజిక మాద్యమాల్లో బాగా వైరల్ అవుతుంది. ఇదిలాఉండగా అసలు ప్రమాదం ఎలా జరగింది, షూటింగ్‌లో అయిందా లేక ట్రావెలింగ్‌లో ఏమైనా అయిందా అనే విషయాన్ని చెప్పలేదు. రష్మిక స్పీడుగా కోలుకోవాలని ఆమె అభిమానులు ప్రార్దిస్తున్నారు. ఇక రష్మిక నటించిన పుష్ప2, కుబేర సినిమాలు ఈ డిసెంబర్‌లో విడుదలవనుండగా సల్మాన్‌ఖాన్‌తో చేస్తున్న బాలీవుడ్ చిత్రం సికిందర్ వచ్చే సంవత్సరం రంజాన్‌కు రిలీజ్ కానుంది. ఇవిగాక రెయిన్ బో, ది గర్ల్‌ఫ్రెండ్ అనే రెండు తెలుగులో చిత్రాల్లో ప్రస్తుతం రష్మిక నటిస్తోంది.

# 27న విడుదలకు సిద్ధంగా దేవర




## - చిత్ర ప్రమోషన్‌లలో తారలు బిజీ

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'దేవర' భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే పాటలతో పలు రికార్డులు సొంతం చేసుకున్న ఈ సినిమా తాజాగా మరో ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఇటీవల ఓవర్సీస్‌లో దీని ప్రీసేల్ టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోన్న ఈ సినిమా ట్రైలర్ నేడు విడుదల కానుంది. ఇది రిలీజ్ కావడానికి ముందే ఓవర్సీస్‌లో ప్రీసేల్ బుకింగ్‌తో మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరుకుంది. దీంతో నార్త్ అమెరికన్ బాక్సాఫీస్‌లో అత్యంత వేగంగా టికెట్ల ప్రీసేల్ ద్వారానే వన్ మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరిన సినిమాగా 'దేవర' నిలిచింది. ట్రైలర్ కూడా రిలీజ్ కాకముందే ఈ ఘనత సాధించిన మొదటి భారతీయ చిత్రంగా రికార్డు నెలకొల్పింది. దీంతో ఎన్టీఆర్ అభిమానులు సంబరపడుతున్నారు. ట్రైలర్ రిలీజ్ అయ్యాక ఈ సంఖ్య మరింత పెరిగి మరిన్ని రికార్డులు నెలకొల్పే అవకాశముందని అనుకుంటున్నారు. ముంబయిలో 'దేవర' ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. ఎన్టీఆర్, జాన్వీకపూర్, సైఫ్ అలీఖాన్‌లు వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొని సినిమా విశేషాలు పంచుకుంటున్నారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నారు. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంత నేపథ్య కథతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. రెండు భాగాలుగా ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.

# సల్మాన్ సికిందర్‌లో కాజల్ అగర్వాల్



బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ 'సికందర్'. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తెలిసిందే. తాజాగా ఈ మూవీలో మరో భామ కూడా చేరిపోయింది. ఇంతకీ ఎవరా బ్యూటీ అనుకుంటున్నారా..? టాలీవుడ్ కలువ కండ్ల సుందరి కాజల్ అగర్వాల్ మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నట్టు వచ్చిన వార్తలు నిజమయ్యాయి. సికిందర్ టీంలోకి కాజల్‌కు స్వాగతం పలుకుతూ.. సెట్స్‌లో జాయిన్ అయిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. మరి మురుగదాస్ ఈ ఇద్దరు భామలను ఎలాంటి పాత్రల్లో చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో సికిందర్ ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ సమాచారం. ఓ వైపు ఎమోషన్స్‌ను హైలెట్ చేస్తూనే.. మరోవైపు హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌తో సికిందర్ సాగనుందట. ఈ చిత్రంలో పాపులర్ యాక్టర్ సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.

# నూతన తహసీల్దార్‌గా కాటం చంద్ర రాజేశ్వర్




**తొలి అక్షరం/ దంతాలపల్లి, సెప్టెంబర్10:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల తహశీల్దార్ గా తేల్లా శ్రీనివాసరావు విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన తరువాత మండలానికి నూతన తహసీల్దార్ గా మంగళవారం రోజు ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన కాటం చంద్ర రాజేశ్వర్,ఆయన కామరెడ్డి జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తు పదోన్నతిపై దంతాలపల్లి మండలానికి వచ్చారు.

# ఎస్సీ అంగన్వాడి కేంద్రంలో పోష్ణాభి పఠనాభి ఎనీమియాపై అవగాహన

**తొలి అక్షరం/మరిపెడ,సెప్టెంబర్10:** మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మరిపెడ సెక్టర్ లో మరిపెడ ఎస్సి అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం పురస్కరించుకొని రెండో వారంలో భాగంగా పోషనాభి, పఠనాభి ,అనిమియా మొదలగు వాటి గురించి ఐసీడీ ఎస్ మరిపెడ సెక్టర్ సూపరజర్ శ్రీమతి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రీస్కూల్ పిల్లలకు వారి స్కూల్ బుక్స్ లో ఉన్నటువంటి సిలబస్ ప్రకారం కథలు చెప్పడం వారితో చెప్పించడం వంటివి చేయాలని మరియు రక్తహీనత గురించి తీసుకోవాల్సిన పౌష్టికాహారం మరియు ఆరోగ్య కార్యకర్తలతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్, మరియు అంగన్వాడీ కార్యకర్తఏడేల్లి సునీత , ఆయా బాశి పొంగు నిర్మల అంగన్వాడి ప్రీ స్కూల్ పిల్లలు మరియు వారి పేరెంట్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

